# 17- సామూహిక ఫజ్ర్ నమాజ్ ఘనత

عَنْ أَبِي هُرَيْرَةَ ﵁ قَالَ سَمِعْتُ رَسُولَ اللَّهِ ﷺ يَقُولُ: ((تَفْضُلُ صَلَاةُ الْجَمِيعِ صَلَاةَ أَحَدِكُمْ وَحْدَهُ بِخَمْسٍ وَعِشْرِينَ جُزْءًا وَتَجْتَمِعُ مَلَائِكَةُ اللَّيْلِ وَمَلَائِكَةُ النَّهَارِ فِي صَلَاةِ الْفَجْرِ ثُمَّ يَقُولُ أَبُو هُرَيْرَةَ فَاقْرَءُوا إِنْ شِئْتُمْ ﴿إِنَّ قُرْآنَ الْفَجْرِ كَانَ مَشْهُودًا﴾ الإسراء:78

**"సామూహికంగా చేసే నమాజ్ పుణ్యం మీలో ఒక వ్యక్తి ఒంటరిగా చేసే నమాజ్ కంటే 25 రెట్లు శ్రేష్ఠమైనది. ఫజ్ర్ నమాజు సమయంలో రాత్రి వేళ వచ్చే దూతలు, పగటి వేళ వచ్చే దూతలు పరస్పరం సమావేశమవుతారు"** అని ప్రవక్త ﷺ చెప్పగా నేను విన్నాను అని అబూ హురైర ఉల్లేఖిస్తూ, ఇలా చెప్పారుః దీని సాక్ష్యం మీరు చూడ దలుచుకుంటే చదవండి ఖుర్ఆన్ ఆయతుః **{నిశ్చయంగా తెల్లవారు జామున ఖుర్ఆన్ పఠించునప్పుడు దైవదూతలు వచ్చియుందురు}.** (17:78). (బుఖారి, ముస్లిం).

عن أبي هريرة ﷺ قال: قال رسول الله ﷺ: **إِنَّ أَثْقَلَ صَلَاةٍ عَلَى الْمُنَافِقِينَ صَلَاةُ الْعِشَاءِ وَصَلَاةُ الْفَجْرِ وَلَوْ يَعْلَمُونَ مَا فِيهِمَا لَأَتَوْهُمَا وَلَوْ حَبْوًا وَلَقَدْ هَمَمْتُ أَنْ آمُرَ بِالصَّلَاةِ فَتُقَامَ ثُمَّ آمُرَ رَجُلًا فَيُصَلِّيَ بِالنَّاسِ ثُمَّ أَنْطَلِقَ مَعِي بِرِجَالٍ مَعَهُمْ حُزَمٌ مِنْ حَطَبٍ إِلَى قَوْمٍ لَا يَشْهَدُونَ الصَّلَاةَ فَأُحَرِّقَ عَلَيْهِمْ بُيُوتَهُمْ بِالنَّارِ** متفق عليه

ప్రవక్త ﷺ ప్రబోధించారని, అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"కపట విశ్వాసులకు అతిభారమైన నమాజు ఇషా మరియు ఫజ్ర్. ఒక వేళ ఈ రెండు నమాజులకు ఎంత పుణ్యం లభిస్తుందో తెలిస్తే వారీ నమాజుల్లో పాల్గొనడానికి మోకాళ్ళ మీద కుంటుకుంటూ రావలసి వచ్చినాసరే తప్పకుండా వచ్చేదరు. నమాజు కొరకు ఇఖామత్ ఇవ్వమని చెప్పి, నమాజు చేయించడానికి (నా స్థానంలో) మరొకరిని నియమించి, నా వెంట కొంత మందిని వారితో కట్టెల మోపును తీసుకొని సామూహిక నమాజులో హాజరు కాని వారి వైపు వెళ్లి వారు ఇండ్లల్లో ఉండగానే వారి ఇండ్లను తగలబెడదామని (ఎన్నోసార్లు) అనుకున్నాను".**

عن عثمان ﷺ قال: سمعت رسول الله ﷺ يقول: **مَنْ صَلَّى الْعِشَاءَ فِي جَمَاعَةٍ فَكَأَنَّمَا قَامَ نِصْفَ اللَّيْلِ وَمَنْ صَلَّى الصُّبْحَ فِي جَمَاعَةٍ فَكَأَنَّمَا صَلَّى اللَّيْلَ كُلَّهُ.**

**"ఇషా నమాజు సామూహికంగా చేసినవారికి సగం రాత్రి నమాజు చేసినంత పుణ్యం లభించును. ఫజ్ర్ నమాజు సామూహికంగా చేసిన**

**వారికి రాత్రంతా నమాజు చేసినంత పుణ్యం లభించును"** అని ప్రవక్త ﷺ చెప్పగా నేను విన్నాను అని ఉస్మాన్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు.

عن جندب بن عبد الله ﷛ قال: قال رسول الله ﷺ: **مَنْ صَلَّى صَلَاةَ الصُّبْحِ فَهُوَ فِي ذِمَّةِ اللَّهِ فَلَا يَطْلُبَنَّكُمْ اللَّهُ مِنْ ذِمَّتِهِ بِشَيْءٍ فَإِنَّهُ مَنْ يَطْلُبْهُ مِنْ ذِمَّتِهِ بِشَيْءٍ يُدْرِكْهُ ثُمَّ يَكُبَّهُ عَلَى وَجْهِهِ فِي نَارِ جَهَنَّمَ.** [رواه مسلم]

ప్రవక్త ﷺ సెలవిచ్చారని, జుందుబ్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"ఫజ్ర్ నమాజ్ సామూహికంగా చేసిన వ్యక్తి అల్లాహ్ రక్షణలో ఉంటాడు. అల్లాహ్ తన రక్షణలో ఉంచినదాని గురించి మిమ్మల్ని విచారించకుండా (జాగ్రత్తగా) ఉండండి. అతను తన రక్షణలో ఉన్న దాని విషయంలో విచారించి (విచారింపబడిన వ్యక్తి నేరస్తుడుగా) పట్టుబడుతే ఆయన అతన్ని తలక్రిందులుగా చేసి నరకములో పడవేస్తాడు"**. (ముస్లిం).

## విశేషాలుః

1- ఫజ్ర్ నమాజ్ ఘనత, అది దూతలు హాజరయ్యే సమయమని తెలిసింది.

2– అది వంచకులకు కష్టంగా ఉంటుంది.

3– సామూహికంగా నమాజు చేసిన వ్యక్తి అల్లాహ్ రక్షణలో ఉంటాడు.